

లేలెమ్మో సుషమా సువర్ణమయి! లేలే! సుప్రభాతోదయ
శ్రీ లల్లల్లన దిక్కులందు ప్రసరించెన్; మందమందానిలం
బాలోలాలకమైన నీ మొగము ముద్దాడెన్; పికస్వామి రా
గాలాపంబులు సాగె మంజుల వసంతారామ కుంజమ్ములన్.

నిద్దుర మేలుకొమ్ము తరుణీ! అరుణారుణ రాగమాలికల్
దిద్దుచునుండె బాలరవి దీప్తులు నీ నునుజెక్కుదోయిపై;
ముద్దులు మూటగట్టెను ప్రముగ్ధపయోరుహపత్రనేత్ర! నీ
నిద్దపు నీలి ముంగురులు నెన్నుదుటన్ నటనమ్మొనర్చుమన్.

డాక్టర్ కరుణశ్రీ "అమర్ ఖయామ్" పద్యకావ్యం నుంచి

శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి (కల్యాణ భారతి, రవీంద్రనగర్, గుంటూరు - 6) గారికి కృతజ్ఞతలతో

## కాలం దాటని కథ

ఆ రోజు మా బాస్ ఆఫీసు పనిమీద బొంబాయి వెళ్ళవలసి వచ్చింది. నేను కూడా ఎయిర్ పోర్టుకు వెళ్ళాను. భారత రైల్వేలకు మేమూ తీసిపో మన్నట్టుగా ప్లేన్ ఒక గంట ఆలస్యంగా బయలుదేరు తుందని తెలిసింది. నేనూ ఇంటికి చేరడం ఒక గంట ఆలస్యమవుతుంది కనుక ఈ విషయాన్ని నా శ్రీమతికి తెలియచేయాలనుకుని ఫోన్ దగ్గరికి వెళ్ళాను. ఇంటి నెంబరు డయల్ చేసి అవతలి వైపు 'రింగ్' అవగానే అర్థ రూపాయి నాణెం వేయబోయేంతలో—

"సార్-ఆగండి సార్. ఒక పావలా ఇవ్వండి" అన్నాడు ప్రక్కనే వున్న ఓ నలభై ఏళ్ళ వ్యక్తి. నాకు అర్థం కాలేదు.

"పావలా ఎందుకు ఇవ్వాలి" అన్నాను.

"ఇవ్వండి సార్, చెబుతాను" అన్నాడు మళ్ళీ. విషయం అర్థం కాకుండానే జేబులోంచి పావలా తీసి ఇచ్చాను.

## కామెంట్ ప్లీజ్

అతను ఆ పావలా తీసుకుని—

"మీకు ఓ పావలా లాభం సార్" అన్నాడు. నాకు అసలేమీ అర్థం కాలేదు. నా దగ్గర పావలా తీసుకుని పైగా నాకు పావలా లాభమంటాడేమిటి?

నా ముఖంలోని క్వశ్చన్‌మార్క్ చూసి అతనే అన్నాడు...

"మీరిప్పుడు ఆ అర్థరూపాయి అందులో వేసి వుంటే మీకు టెలిఫోను నంబరు దొరికి వుండేది కాదు. పైగా అర్థరూపాయి నష్టపోయేవాళ్ళు. ఈ ఫోనుకు ఇటే వల ఒక రోగం వచ్చింది. అవతలి వైపు ఫోన్ 'రింగ్' అవుతుంది. కానీ అర్థరూపాయి వేయగానే లైను 'కట్' అయిపోతుంది. ఈ ఫోను పుణ్యమా అని ఏదో నాలుగు పావలాలు సంపాదించుకుంటున్నాను" అన్నాడు.

నిజమే-పావలా మిగుల్చుకున్నాను కదా! కాదు, కాదు పావలా నష్టపోయాను. ఫోను మాట్లాడ లేదు. కానీ పావలా పోయింది. అర్థ రూపాయి వేసి వుంటే, ఇంకో పావలా కూడా నష్టపోయేవాణ్ణి.

అందుకే-వెంటనే ఏమి మాట్లాడాలో అర్థం కాలెదు నాకు.

—గుంపర్తి శ్రీనివాసమూర్తి